

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 23 సెప్టెంబర్ 2024




## విద్యార్థుల తల్లిదండ్రుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా గాలి మాటలు మాట్లాడొద్దు

- ఇంకెంతకాలం గజ్వేల్ ప్రజలను మభ్య పెడతావు
- గురుకుల విద్యకు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత
- ప్రతి విద్యార్థిపై రూ లక్ష ఖర్చు చేస్తున్న ప్రభుత్వం
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ :- గురుకుల విద్యపై పనికి రాని పని లేని బిఆర్ఎస్ ఓ నాయకుడు గాలి మాటలు మాట్లాడొద్దని, ప్రతి విద్యార్థి పై ప్రభుత్వం రూ లక్ష ఖర్చు చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ మైనారిటీ గురుకుల పాఠశాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తో కలిసి సందర్శించి ఆయన మీడియాతో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో గాలి మాటలతో పబ్బం గడుపుకుంటున్న పనికి రాని, పని లేని బిఆర్ఎస్ నాయకుడు ఇక పద్ధతి మార్చుకో? ఇక నీ ఆటలు సాగనివ్వము అని స్పష్టం చేశారు. ముఖ్యంగా గురుకుల విద్యాలయాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం పెడుతున్నట్లు తెలిపారు. మైనార్టీ గురుకుల విద్యార్థులు మంచి ఆహారం, చక్కటి విద్య అందుతున్నట్లు పేర్కొంటుండగా, మెరుగైన ఫలితాలు సైతం వస్తున్నట్లు సంబంధిత వార్డెన్ చెప్పినట్లు ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే సీఎం రేవంత్ సాహసోపేత నిర్ణయాలతో ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును జీర్ణించుకోలేని సన్నాసులు రోడ్లపై తిరుగుతూ ఇష్టం వచ్చినట్టు వాగుతున్నట్లు పేర్కొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పినప్పటికీ మార్పు రాలేదని, అలాగే ముంపు గ్రామాల్లో నమ్మించి గొంతు కోసిన బిఆర్ఎస్ పార్టీ నేతలను నిర్వాసితులు నిలదీస్తున్నట్లు తెలిపారు. కాగా ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్ కు నీటి తరలింపు జరుగుతుండగా, ప్రజలు, రైతులను తప్పుదోవ పట్టించే విధంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని నిలదీశారు. ఓవైపు కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్, సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం, గొర్రెల స్కాం, పర్యాటకశాఖ నిధుల మళ్లింపు తదితర అంశాలపై విచారణ జరుగుతుండగా, త్వరలోనే కెసిఆర్ కుటుంబ సభ్యులు, అప్పటి మంత్రుల బండారం బయటపడనున్నట్లు చెప్పారు. అయితే త్వరలోనే జైలుకెళ్తామని భావించిన వారు ప్రజలను రెచ్చగొట్టే ప్రకటనలతో తప్పుదోవ పట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. జంట నగరాలలో చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయమవుతున్న దృష్ట్యా చెరువులు, కుంటల సంరక్షణకు ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటుచేసి కఠిన చర్యలు తీసుకుంటుండగా, బిఆర్ఎస్ పార్టీ పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి పేదను ఆర్థికంగా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో జగదేవాపూర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, వహీద్, యాదయ్య కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు నాయకులు సమీర్, అజ్గర్, వర్గల్ మోహన్, జగదేవ్ పూర్ కరుణాకర్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటున్న హైడ్రా

- పటేల్ గూడా, కిష్టారెడ్డిపేట లో కూల్చివేతల పర్వం.
- అక్రమ నిర్మాణాల పై హైడ్రా ఉక్కు పాదం.
- యధావిధిగా సాగిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు.





అమీన్ పూర్ మేజర్ న్యూస్ బీ హైడ్రా దూకుడు తో అక్రమ నిర్మాణదారుల గుండెల్లో జె. సి. బి లు పరిగెడుతున్నాయి. ఎవరు అడ్డుపడ్డా తగ్గేదేలే అన్న చందంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పకడ్బందీ వ్యూహంతో ముందుకు కదులుతూ అక్రమ నిర్మాణాలను కూకటి వేళ్ళతో పెకలించి వేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను, చెరువులు, కుంటలు, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల లో అక్రమ నిర్మాణాలపై ఏ కోశాన ఉపేక్షించేది లేదు. అని నిర్మోహమాటంగా తమ పార్టీ నేతలు ఉన్నా ఆలోచించాల్సిన అవసరం లేదు అన్న చందంగా ఆయన ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట, పటేల్ గూడా పరిధిలో భారీ అక్రమ నిర్మాణాలు కూల్చివేసి ఇక ఎవరిని ఉపేక్షించేది లేదు అనే సంకేతం ఇచ్చారు. వివరాల్లోకి వెళితే ముందుగా పటేల్ గూడా పరిధిలోని సర్వే నంబర్ 12 లో బి. ఎస్. ఆర్ ఫేస్ 3 లో సుమారు 35 అక్రమ విల్లాల నిర్మాణాలను గుర్తించారు. కాగా నిర్మాణదారులు ఈ నిర్మాణాలకు సర్వేనెంబర్ 6 గా మార్చి పటేల్ గూడా గ్రామ పరిధి అని రిజిస్ట్రేషన్ల సాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పూర్తి విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు విచారణ జరిపి అది ఐలాపూర్ తాండాకు చెందిన 12 సర్వేనెంబర్ అని నిర్ణయించి అందులోని సుమారు 35 విల్లాలను కూల్చివేశారు. అనంతరం ఇష్టారెడ్డిపేటలోని 164 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం, హైడ్రా ధికారులు, జిహెచ్ఎంసి సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విస్మయానికి గురైన ప్రజలు

కాగా ఆదివారం కూల్చివేతలు ఊహించని ప్రజలు ఒక్కసారిగా హైడ్రా అధికారులు భారీ ఎత్తున జె. సి. బి లతో ఆ ప్రాంతంలో కి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక్కడ ఏం జరుగుతుంది అంటూ ప్రజలు అయోమయానికి గురై కూల్చివేతలను వీక్షించడానికి భారీ ఎత్తున అక్కడికి చేరారు. పరిస్థితి చేయి దాటకుండా పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను నియంత్రిస్తూ కూల్చివేతల పర్వాన్ని కొనసాగించారు.

# ఇంత నిర్లక్ష్యమా..!






మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : సెలవు దినాలు వస్తే చాలు ఎక్సైజ్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తాయి.ఆదివారం రోజున మేజర్ న్యూస్ సందర్శించగా ఎక్కడ చూసినా ఖాళీ కుర్చీలు ఉన్నాయి.డ్యూటీ లో ఎవరున్నారని సి ఐ నీ చరవాణి ద్వారా వివరణ కోరగా ఉన్నారని చెప్పిన కాసేపటికి ఎక్సైజ్ కానిస్టేబుల్ రావడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం సమాచార చట్టం - 2005 బోర్డు పైన అప్పిలెంట్ అధికారి ఫోన్ నంబర్ పని చేయట్లేదు ఎందుకని కానిస్టేబుల్ ను ప్రశ్నిస్తే వాస్తవమే ఫోన్ నంబర్ మారింది అని నిర్లక్ష్యంగా జవాబు చెప్పడం జరిగింది.మారిన ఫోన్ నంబర్ ఎందుకు మార్చలేదో వివరణకై సి ఐ కి ఫోన్ చేస్తే స్పందనలేదు. నంబర్ మారితే బోర్డు పైన ఫోన్ నంబర్ మార్చాల్సిన అదికారులు దానిని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఇంత నిర్లక్ష్య%శీ%గా విధులు నిర్వహిస్తున్న సి ఐ తోపాటు అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కరణకై

**ప్రజావాణిని ఉపయోగించుకోండి**
**మాసాయిపేట్ తహసిల్దార్ జ్ఞాన జ్యోతి.**



తూప్రాన్ : మేజర్ న్యూస్ :- మాసాయిపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ జ్ఞాన జ్యోతి కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి జరుగుతుందని మండల త ్ ఎ ా సి ల ్ద ా ర ్ మాట్లాడుతూ తెలిపారు. ప్రజావాణి లో ఆర్జీలు ఇవ్వొచ్చని ముఖ్యంగా భూ సమస్యలు , ఫిర్యాదులైన వచ్చిన ఆ సమస్యలను కార్యాలయంలో పరికి పరిష్కరిస్తామని తెలిపారు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిష్కారం చేసినందుకు ప్రజావాణి లో భూ సమస్యలపై ఉపయోగించుకొనడానికి ప్రతి సోమవారం ప్రజావాణిలో అర్జీలను పరిష్కరించి గ్రామీణ ప్రాంత ప్రజలు కలెక్టర్ కార్యాలయం వెళ్లకుండా ఇక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.


వివరాలు 8లో

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ పార్కులో గల హెల్త్ కేర్ సెంటర్ లో గచ్చిబౌలి ఒమేగా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ, 2డీ ఎకోతో పాటు మహిళలకు ప్యాప్సిమియర్, మోమోగ్రఫి మొదలగు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 175 మందికి వైద్యసేవలు అందించారు. వైద్యులు డాక్టర్ నిహాలా షరీన్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సాయితేజ ( ఆంకాలజిస్ట్ ), డాక్టర్ అనుష (డెంటల్) డా ప్రసాదరెడ్డి స్మార్ట్ విజన్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య, సుమన్ రెడ్డి, మంగపతి,సురేష్,శేఖర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, వాణి సాంబశివరావు అమ్మయ్య చౌదరి, మల్లేస్వరి, నూతక్కి పూర్ణచంద్రావు మరియు హాస్పిటల్ ప్రతినిధులు అనురాగ్, వెంకటేష్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావు ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందించడంలో

# ముందు నిలవడం హర్షణీయం

### కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్;రాందేవ్ రావు ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందించడంలో ముందు నిలవడం హర్షణీయం అని కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. బాలానగర్ డిసిపి సబ్ డివిజన్ లోని ఎనిమిది పోలీసు స్టేషన్లలో గల పోలీసు సిబ్బందికి రాందేవ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో యాన్యువల్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 6 గంటలకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలానగర్, కూకట్ పల్లి, కెపిహెచ్బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ నుండి కానిస్టేబుళ్ల వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బిఎం ఐ, న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంపై కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో ముందు టారని, విధినిర్వహణలో కర్తవ్యంలలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, సమాజంలో భద్రతకై పోలీసు శాఖ అహర్నిశలు శ్రమిస్తారని అలాంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు తమ సేవలను అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రిలో ఎల్లప్పుడు ముందుంటుంది అన్నారు. కరోనా సమయంలో పోలీసు శాఖ వారు ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమన్నారు. సమాజంలోని ఏ పౌరునికి ఎలాంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ అని అన్నారు. సమస్యను పరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే తమ అంతిమధ్యయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి నేడు ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం అనేది ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయమని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, బాలానగర్ ఏసిపి హనుమంతరావుకు ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. ఏసీపి హనుమంతరావు ఈ మెగా వైద్య శిబిరం పర్యవేక్షించి సమాజానికి ఇంత మంచి ఆరోగ్య సేవలను అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ నర్సులు అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృాఎషి చేసిన మెగా వైద్య శిబిరం రాందేవ్ రావ్ హాస్పిటల్లో నిర్వహించడం ఆనందంగా ఉందని హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు, కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## 'రాగరాగిణి' అక్కినేని శతజయంతి వేడుకలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ :విభిన్నపాత్రల్లో ప్రతిభావంతంగా నటించి సినీవినీలాకాశంలో తనదైన ముద్రవేసిన సినీనటుడు పోలాప్రగడ జనార్ధనరావు(జెన్నీ) అని రాగరాగిణి సిస్టర్స్ ఎంవీరమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మిలు పేర్కొన్నారు. మైమ్ ఆర్టిస్టుగా కీర్తిసోపానం ప్రారంభమైందని తెలిపారు. 400పైగా సినిమాల్లో నటించిన జెన్నీ గొప్పనటుడని రాగరాగిణి సిస్టర్స్ అభినందించారు. ఇసిఐఎల్‌లో 32యేళ్ళపాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని, 500 టీవీ సీరియల్స్500కు పైగా మైమ్ షోల్లో కూడా ఆయన పాల్గొన్నారు. 50కు పైగా కథానికలు రాసి రచయితగా పేరు తెచ్చుకున్నారు జెన్నీ.హాస్యనటుడుగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ముద్రవేసారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, ఉస్మానియా, ఆంధ్రా యూనివ ర్సిటీల్లో సన్మానం పొందారు. ఏపీ నంది అవార్డ్సు కమిటీ జూరీ మెంబర్‌గా బాధ్యతాయుతపదవిలో రాణించారు. దేశవ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి జెన్నీ బోల్డన్ని బహుమతులను, అవార్డులను అందుకున్నారు. సినీ,టీవీ, రేడియో,మైమ్, రచయిత,నటులుగా .. బహుముఖ ప్రజ్ఞాశాలి జెన్నీకి అక్కినేనినాగేశ్వరరావు శతజయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించనున్నట్లు రాగరాగిణి సిస్టర్స్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవరాం,సెప్టెంబర్ 25న త్యాగరాయగానసభలో జెన్నీకి ఆత్మీయ సత్కారం చేయబోతున్నట్లు రాగరాగిణి సిస్టర్స్ ఎంవీ రమణకుమారి,ఎంవీ సుబ్బలక్ష్మిలు తెలిపారు. ఈ సందర్భంగా సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## లక్నో పర్యటనలో హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ల బృాఎందం లక్నో లో అధ్యయన యాత్ర చేస్తున్నారని హస్తినాపురం కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం హైదరాబాద్ నగరంలో ప్రజల సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి ట్రాఫిక్ పారిశుద్ధ్యం పై అవగాహన తెచ్చుకోవడం మౌలిక వసతులు మెరుగుపరచుకోవడానికి లక్నో నగరం చేస్తున్న మెలుకవలను తెలుసుకోవడం మన హైదరాబాద్ నగరంలో వాటిపై అధ్యయనం చేసి ప్రవేశపెట్టడం ముఖ్య ఉద్దేశమని కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ తెలిపారు.

## కానిస్టేబుల్ సాయికుమార్‌కు ఘన నివాళులు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. బోరబండ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సాయికుమార్ ఈ నెల 20న డ్యూటీలో ఉండగా హార్ట్ ఎటాక్‌తో ఆకస్మితంగా మృతి చెందాడు. ఈ మేరకు పీఎస్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సంతాప సభలో బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియూద్దీన్ ఇన్స్‌పెక్టర్ వీరశేఖర్‌తో కలిసి సాయికుమార్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకముందు రెండు నిమిషాలు మౌనం పాటించి సాయికుమార్ అమర్‌రహే అంటు పీఎస్ సిబ్బంది, స్థానిక కంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసు అను పధానికి సాయికుమార్ ఒక ఉదాహరణగా నిలుస్తు తన డ్యూటీని నిర్వర్తిహించడం ఎంతొ గొప్ప విషయం అని గుర్తు చేశారు. తన రెండు నెలల గౌరవ వేతనాన్ని సాయికుమార్ కుటుంబ సభ్యులకు అందజేయాలని నిర్ణయం తీసుకున్న బాబా ఫసియుద్దీన్ ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్‌కు చెక్కును అందజేశారు. ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ రహ్మత్‌నరగ్ ఔట్ పోస్ట్‌లో అలాగే బోరబండ పీఎస్ ఏర్పాటు అయిన నాటి నుండి ఇక్కడ తన సమయ అనుసారము డ్యూటీ చేయడంతో పాటు వివాదాలకు దూరంగా ఉంటు తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తులసి రాం నాయక్, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందిని అభినందించిన సిపి అనురాధ






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జల్సాలు చేయడానికి డబ్బులు లేనందున బంగారం దుకాణంలో దొంగతనం చేసిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఏసిపి మధు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18 న వేపంచి షణ్ముఖ రెడ్డి తండ్రి అప్పారావు వయస్సు 24 సంవత్సరములు, మద్దిల పాలెం , విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ని పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఈ నెల 18 న నిందితుడు హైదరాబాద్ లో తన స్నేహితుడి వద్ద మోటార్ సైకిల్ అవసరం ఉన్నదని నెంబర్ టి ఎస్ 07 ఎఫ్ -8689 నంబర్ గల దానిని తీసుకుని హైదరాబాదులో బంగారం షాప్ లో దొంగతనం చేస్తే వెంటనే పట్టు పడతానని భయపడి అదే మోటార్ సైకిల్ తో సిద్దిపేటకు వచ్చి లాల్ కమాన్ సమీపంలో ఉన్న నయీం మియా బంగారం షాపులోకి వెళ్లి బరువు ఎక్కువ ఉన్న చైన్లు చూపించమని అడగగా షాపు యజమాని ఒక ట్రేలో ఐదు బంగారు చైన్లు పెట్టగా అవి చూస్తున్నట్టు నటించి ట్రైతోయుక్తముగా బంగారు చైన్లు దొంగలించుకుని పక్క సంధిలో పెట్టిన తన మోటార్ సైకిల్ తీసుకుని హైదరాబాద్ వైపు వెళ్ళుచుండగా టోల్గేట్ వద్ద టోల్గేట్ సిబ్బందిని చూసి పోలీసులు అనుకొని మోటార్ సైకిల్ ని అతివేగంగా నడపగా కింద పడిపోయాడు, రక్త గాయాలైనాయి టోల్గేట్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి పంపించారని అన్నారు. అదే బైక్ తో ప్రజ్ఞాపూర్ కు వచ్చి ప్రజ్ఞాపూర్ కనకదుర్గ పార్కింగ్ సెంటర్లో బైక్ను పార్క్ చేసి షర్టు విప్పి బ్యాగులో పెట్టి తన బ్యాగులో ఉన్న వేరే షర్టును వేసుకొని దొంగలించిన బంగారు గొలుసులు షర్టు జేబులో వేసుకుని బస్సు ఎక్కి హైదరాబాద్ వెళ్ళినట్లు తెలిపారు. బంగారం హైదరాబాదులో అమ్మితే పట్టుబడతానని అనుమానంతో కరీంనగర్ లో అమ్ముదామని ఈ నెల 21 న ఉదయం ప్రజ్ఞాపూర్ కు వచ్చి పార్కింగ్ లో పార్కు చేసిన మోటార్ సైకిల్ తీసుకుని కరీంనగర్ వైపు వెళ్లుచుండగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మరియు సిబ్బంది అధికారులు సిబ్బంది సీసీ కెమెరాల ఫుటేజ్ మరియు మరియు టెక్నాలజీ ద్వారా నిందితుని కదలికలు గమనించి రంగీలా దాబా చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గమనించిన పై నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని విచారించగా ఐదు బంగారు చైన్లు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని అన్నారు.

బంగారు చైన్లు ఐదు, అందాజా 8 తులాలు , దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ , దొంగతనం చేసినప్పుడు ధరించిన రెడ్ షర్టు ను నిందితుని నుండి రికవరీ చేసినట్లు తెలిపారు. పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది సుధాకర్ రెడ్డి , ప్రశాంత్, యాదగిరి, ప్రవీణ్, లను పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారని త్వరలో రివార్డు అందజేస్తారని ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ షాపు యజమానులు ప్రతి షాపులో మరియు చుట్టుపక్కల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .సీసీ కెమెరాలు ప్రజల రక్షణకు ఎల్లవేళలా 24%ఠ%7 పనిచేస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టడం సులువుగా ఉంటుందన్నారు. ప్రతి షాపు యజమాని తప్పకుండా సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. బంగారం ఇతర విలువైన షాపులకు ఎవరైనా అనుమానాస్పదంగా వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. వచ్చిన వ్యక్తులు ఏం చేస్తున్నారో వారి యొక్క కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు.

# సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ది బెస్ట్ ఎడ్యుకేటర్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ అవార్డును ఇటీవల హైదరాబాద్ లోని షాపూర్ నగర్ శుభం హొటల్లో పొందిన జిల్లా కేంద్రంలోని డి ఎస్ ఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి నీ పాఠశాల పేరెంట్ ఆర్ వన్ న్యూస్ రాష్ట్ర అధ్యక్షుడు, సెక్రటేరియట్ పి ఆర్ ఓ సాతర్ల మహేష్ పాఠశాల ఆవరణలో శనివారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో విలువైనదని అన్నారు.నిస్వార్థంగా 33 సంవత్సరాల నుండి ఎంతో మంది చిన్నారులకు విద్యాబుద్దులు నేర్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.సన్మానాలు, అవార్డులు బాధ్యతలను పెంచుతాయనీ సన్మాన గ్రహీత అన్నారు.చిన్నారులకు విద్యాబుద్దులు నేర్పిస్తూ విద్యా సేవ చేయడానికే జీవితం అంకితం చేస్తానని తెలిపారు.విద్యార్థులు సమాజంలో ఉత్తమ విద్యార్థులుగా ఎదిగినపుడే ఎదిగిన విద్యార్థిని చూసి మొదటగా సంతోష పడేది ఉపాద్యాయుడేనని అన్నారు.వ్యాపార రీత్యా కాకుండా సేవా భావంతోనే పాఠశాల నెలకొల్పడం జరిగిందన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ ని నగరంలోని ఆయన నివాసంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీని ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాయకులు షబ్బీర్ అలీ కి వివరించారు. సంస్థాగతంగా నెలకొన్న పార్టీ కార్యక్రమాలపై విన్నవించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రయ్య గోపాలమ్మ నాయకులు అబ్దుల్ బషీర్, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, రాజు నాయక్, సాయి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నేతాజీ స్కూల్ విద్యార్థిని





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి వారి ప్రజ్ఞ వికాస్ మరియు ట్రస్మ అధ్వర్యంలో ఆగస్టు 2,3 తేదీలలో జిల్లా పరిదిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో సెలెక్ట్ అయిన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముంచితల్ లో ఈ నెల 21 న పోటీ నిర్వహించగా జిల్లా కేంద్రానికి చెందిన నేతాజీ స్కూల్ విద్యార్థిని బి. సాత్విక చిత్రలేఖనంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం దక్కిందనీ పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ ఆదివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. చిన జీయర్ స్వామివారి చేతుల మీదుగా నగదు బహుమతి తో పాటు సర్టిఫికేట్ అందచేశారనీ అన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు సుభాష్ కు ఉత్తమ సీఈఓ సర్టిఫికేట్ అందచేశారు. స్వామి వారు మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు తగ్గాయని అన్నారు. దేశ భక్తి, దైవభక్తి పూర్తిగా లోపించి ఎన్నో వ్యసనాలకు బానిస అవుతున్నారని చెప్పారు. తలచిన స్వామి వారు సమాజ మార్పు కోసం విద్యార్థులలో కృతజ్ఞత భావం, దేశభక్తి పెంపొందించాలని కోరారు. రాష్ట్రస్థాయిలో ప్రతి జిల్లా స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ వారసులని దేశ భక్తి దైవభక్తి ఎక్కువ ఎక్కువ కలిగి ఉండాలని అన్నారు.

# కార్యకర్త భౌతిక దేహానికి నివాళలర్పించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాములు శుక్రవారం పటాన్ చెరువు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి శనివారం పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, నాయకులు నాగరాజు బాలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు

# అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో 842 యోగా ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున నోటిఫికేషన్ జారీ చేసిందనీ ఆయుర్వేదిక్ డిస్పెన్సరి అధికారి ఉమా దేవి పత్రికా ప్రకటనలో తెలిపారు.421 పోస్టులు పురుషులతో, 421 పోస్టులు మహిళలతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.వీటిని కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.పురుష యోగా ఇన్స్ట్రక్టర్ లు నెలకు 32 యోగా తరగతులు, మహిళా యోగా ఇన్స్ట్రక్టర్ లు నెలకు 20 యోగా తరగతులకు హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రతీ తరగతి గంట సేపు ఉంటుందనీ , ఒక్కో తరగతి 250 రూపాయల పారితోషికం చెల్లిస్తారని అన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో వాక్ ఇన్ ఇంటర్వ్యూ లకు హాజరు కావాలని సూచించారు.ఉమ్మడి జిల్లా ఆయుష్ హెడ్ క్వార్టర్ లలో ఇంటర్వ్యూ లు జరుగుతాయని అన్నారు. ఈ నెల 24 న అదిలాబాద్, 25 న నిజామాబాద్, 26 న మెదక్, రంగారెడ్డి, 27 న వరంగల్, నల్గొండ, 28 న కరీంనగర్, 30 ఖమ్మం,మహబూబ్ నగర్ జిల్లాలలో ఇంటర్వ్యూ లు నిర్వహించబడుతాయని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే





కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మిరా?న్ పేట్ గ్రామానికి చెందిన కూలి శేఖర్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున వారి భార్య పద్మ కి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును ఆదివారం అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి తాజా మాజీ సర్పంచులు శ్రవణ్ కుమార్ యాకూబ్ ఉప సర్పంచ్ రాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాయిలు నాయకులు నాందేవ్ వార్డు సభ్యులు అంజయ్య భూమయ్య యువత అధ్యక్షులు అప్సర్ పటేల్ ఎల్లయ్య అన్నారావు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా ఎన్రిచ్ ఏరియాలో అక్రమ నిర్మాణాలు

## చర్యలకై స్థానికుల డిమాండ్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ఎన్రిచ్ పారిశ్రామిక వాడలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సర్వేనెంబర్ 81, 84లోని ఎన్రిచ్ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ పరిశ్రమ యజమాన్యం ఇస్టారీతిన వ్యవహారిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతోంది.పరిశ్రమ లోపలి భాగంలో గత నెల రోజులుగా షెడ్ల నిర్మాణం కొనసాగిస్తోంది. అంతటితో ఆగకుండా పోలీస్ స్టేషన్కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన పెద్ద ఎత్తున డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణ పనులను చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి యాజమాన్యం గండి కొడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం అటువైపుగా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని సరైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలపై అవగాహన





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పలు వార్డులలో స్థానిక ప్రజలకు మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అనంతరం పలు వార్డులలో ఇండ్ల చుట్టూ ప్రాంగణంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ స్థానిక ప్రజలకు చీపుర్లు పట్టి శ్రమదానం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు, వంశీ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పరామర్శ



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ రాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చాకలి లింగమయ్య సంగమ్మ మరియు దూదేకుల చాంద్ పాషా ఇటీవల మరణించినందున వారి స్వగృహానికి ఆదివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులు గణపతి గంగారం మరియు హుస్సేన్ ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి తాజా మాజీ సర్పంచులు శ్రవణ్ కుమార్ యాకూబ్ ఉప సర్పంచ్ లు అంజయ్య రాజు గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాయిలు నాయకులు నాందేవ్ పీరయ్య,సాయిలు వార్డు సభ్యులు శ్రీకాంత్, అంజయ్య, భూమయ్య, యువత అధ్యక్షులు అప్సర్ పటేల్ ఎల్లయ్య అన్నారావు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : కల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన గణపతి కుమారుడు జీవన్ చెరువులో పడి మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అలాగే కల్హేర్ మండలం ఇందిరానగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త రాములు నాయక్ కి ఇటీవల ఆపరేషన్ జరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ ఉపసర్పంచ్ నాగనాథ్ నాయకులు సంగయ్య విటల్ ప్రకాష్ లక్ష్మణ్ నాయక్ పీరయ్య సాయ గౌడ్ లక్ష్మణ్ నాయక్ సీనియర్ నాయకులు నర్యా నాయక్ రవి నర్సింలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి తండ కి చెందిన యం.శ్రీను కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆదివారం బాధితునికి అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట వెంట పెరిమల్ గౌడ్ సాయి రెడ్డి రాజు నాయక్ అంజి రెడ్డి లాల్యా నాయక్ మాజీ సర్పంచ్ గుండు పాటిల్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 'రోబోటిక్' శస్త్రచికిత్సలతో విప్లవాత్మక మార్పులు

- ఇది ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది
- కీళ్ల చికిత్సకు అత్యాధునిక పద్ధతులు
- అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ మితిన్ ఆచి
- ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2024 నిర్వహణ




హైదరాబాద్, 22 సెప్టెంబర్ 2024: 'రోబోటిక్' తో శస్త్రచికిత్సలు విప్లవాత్మక మార్పులకు నాందిగా చెప్పవచ్చని అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మితిన్ ఆచి తెలిపారు. ఇది ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. కచ్చితమైన వైద్య సేవలకు ఆస్కారం ఉంటుందన్నారు. అపోలో హాస్పిటల్స్, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ తో కలిసి తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (టీఓఎస్ఏ), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీఓఎస్) ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్లోని అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో 8వ ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2024 (ఏఏఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోబోటిక్ శస్త్రచికిత్స దీర్ఘకాలిక సమర్థత ఇంకా పరిశోధనలో ఉందన్నారు. హిప్ రీప్లేస్మెంట్ సమయంలో కచ్చితమైన కప్ పొజిషనింగ్లో, తీవ్రమైన మోకాలి వైకల్యాలు నిర్వహించడంలో దీని ప్రయోజనాలు కాదనలేనివన్నారు. ఈ వురోగతి అధునాతన చికిత్సా ఎంపికలను మరింత సరసమైనదిగా చేస్తాయన్నారు. పెద్ద సంఖ్యలో రోగులకు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఇది కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో సమూల మార్పులకు కారణమవుతుందని తెలిపారు. కీళ్ల సంరక్షణలో అత్యాధునిక వురోగతిని ఈ సమ్మిట్ గుర్తించిందన్నారు. కీళ్లనొప్పులు రాకుండా నిరోధించే లక్ష్యంతో మోకాలిలోని మృాఎదులాస్థి గాయాలకు సంబంధించిన కీళ్ల మార్పిడిలో రోబోటిక్స్ పాత్రపై అంతర్దృాఎష్టులు ఉన్నాయన్నారు. ఈ చర్చలు జాయింట్ ప్రిజర్వేషన్లో అత్యంత అధునాతన పద్ధతులను, భుజం శస్త్రచికిత్సలో కనిష్టంగా ఇన్వాసివ్ కీహోల్ విధానాలను కవర్ చేశాయన్నారు. సీనియర్ సర్జన్ రోబోట్కి సమానమైన ఫలితాలు ఇస్తారని సెమినార్ అభిప్రాయపడిందని తెలిపారు. రోబోల తయారీ, సేకరణ ఖర్చులను తగ్గించుకోవడానికి మేకింగ్ ఇన్ ఇండియా ఉత్తమ మార్గం అన్నారు. భవిష్యత్తులో ఆస్టియో ఆర్థరైటిస్ను నిరోధించడానికి నమ్మదగినదనవన్నారు. స్వల్పకాలిక ఫలితాలలో నిరూపించబడ్డాయని తెలిపారు. దీర్ఘకాలిక ఫలితాలు ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర బోధనా వ్యాయామం యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు విజ్ఞానం, నైవుణ్యాలు రెండింటిపై మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడిందని తెలిపారు. సరైన శస్త్రచికిత్స సూచనలు గుర్తించడంలోనూ నైవుణ్యం సాధించడంలోనూ అన్నారు. విద్యార్థులకు శస్త్రచికిత్స కచ్చితత్వం, నైవుణ్యాన్ని పెంపొందించడంలో సహాయపడిందని తెలిపారు. ఈ సంవత్సరం సమ్మిట్ మోకాలి లేదా తుంటి మార్పిడి శస్త్రచికిత్సలు అవసరం లేకుండా కీళ్ల సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృాఎష్టి సారించిందన్నారు. ఈ చర్చలు కీళ్ల మధ్య మృాఎదులాస్థిని వునరుత్పత్తి చేయడానికి సంచలనాత్మక పద్ధతులను అన్వేషించాయని చెప్పారు. ఇన్వాసివ్ విధానాలు లేకుండా నిర్వహించే రోగులకు ఉపశమనాన్ని అందిస్తాయని చెప్పారు. జాయింట్ రీప్లేస్మెంట్ అనివార్యమైన సందర్భాల్లో సమ్మిట్ రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలలో తాజా వురోగతులను పరిశోధించిందని తెలిపారు. వాటి ఫలితాలను మరియు ప్రయోజనాలను సాంప్రదాయ పద్ధతులతో పోల్చింది. ఆర్థోపెడిక్ కేర్ యొక్క సరిహద్దులను అధిగమించడం, రోగులు వేగంగా కోలుకోవడం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమానికి రెండు వందల యాభై మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, అనేకమంది యువ ఆర్థో ప్రొఫెషనల్స్ హాజరయ్యారు. యాభై ఆర్థోపీడిక్ ప్రక్రియలు, విధానాలు జాతీయ, స్థానిక అధ్యాపకులచే అందించబడ్డాయి.

# ప్రేమించడమే అన్నిటికన్న పెద్ద ధర్మం-స్వామి జితేంద్రియ మహరాజ్జీ





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగరంలోని గౌడియా మఠ్లో మూడు రోజులపాటు జరిగే "ధర్మ సమ్మేళనం"కు అపూర్వ ఆదరణ లభించింది. ఈ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఎందరో మహాత్ములు తరలివచ్చి తమ తమ అభిప్రాయాలను,ఆవేదనను వ్యక్తంచేశారు. ఈ ప్రారంభ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో స్వామి జితేంద్ర మహరాజ్జీ మాట్లాడుతూ ఇతరులకు కష్టాలను పెట్టేదియే హింస అంటారని,అందుకే ఇతరులకు కష్టపెట్టని వాటినే అహింసా అని చెబుతారన్నారు. ఇతరులను ఆదుకుని,ప్రసన్నం చేసుకునే కార్యక్రమాన్నే ప్రేమ అంటారని ఆయన వివరించారు. ఈ ప్రేమ తల్లిదండ్రులద్వారా వస్తోందని,దీన్నే మాతృ ప్రేమ అంటారని,ఈ ప్రేమ దేశంకోసం వెచ్చిస్తేనే దేశంమీద ప్రేమ అంటారన్నారు. ఇదే ప్రేమను దేవుడిమీద చూపితే,దాన్ని భగవత్ ప్రేమ అంటార ని,అప్పుడు మనం భగవంతుడిని ప్రేమిస్తామో,దాని ఉద్దేశ్యం మనం యావత్తు లోకంలోనున్న అన్ని జాతి వర్ణ,దేశంలోని ముఖ్యులచే ప్రేమించబడతారన్నారు. ఇంతేగాక భగవంతుడిని ప్రేమించడంలో ఉద్దేశ్యం,సంసారంలోని అన్ని ప్రాణినుంచి ప్రేమ కలిగిపోతుందన్నారు. స్వామి విష్ణు మహరాజ్జీ ప్రసంగిస్తూ ఏవరైతే భగవంతుడిని ప్రేమించే వ్యక్తి తనవైపు నుంచి పూర్తి చేష్ట చేయాలని,లోకంలోని అన్ని ప్రాణులు సన్మానం పొందుతార న్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ సంస్కృతం విభాగం ప్రొఫెసర్ ఏ. రాహుల్జీ మాట్లాడుతూ సమాజంలో ప్రేమ, భక్తిలు ఎంతో ప్రభావశాలి ప్రచార్ శ్రీ చైతన్య మహాప్రభుజీ ఏమన్నారంటే ధర్మ,కామ,మోక్షలు ప్రేమ భాషగా అర్థం చేసుకునేవారే సర్వోత్తమ్ గ్రంథం మహాభారతమని ఆయన చెప్పారు. మహభారతం విశ్వంలోని అన్ని ధర్మాలకన్న ఈ గ్రంథం ఎంతో గొప్పదని,మహాభారతాన్ని స్వయంగా లోకాధిశుడు అయిన శ్రీకృష్ణ భగవానుడు బోధించిన గ్రంధమని,ఈ గ్రంథంలో లక్ష శ్లోకాలు ఉన్నాయన్నారు. సంస్థ కార్యదర్శి స్వామి జితేంద్రీయ మహరాజ్జీ మాట్లాడుతూ ఈ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9.00 గంటలనుంచే మధ్యాహ్నం 1.00 గంటలవరకు విశాల్ రథ్ యాత్రను ఎంతో దేదివ్యభరితంగా శ్రీకృష్ణుడి సుందరమైన రథంలో ప్రతిష్టించి,పురవీధులగుండా భారీ ఊరేగింపును నిర్వహించగా, బస్తీవాసులు విశాల్ రథ్కు బ్రహ్మరథంపట్టి,శ్రీకృష్ణ భగవానుడిని ఎంతో భక్తిభావంతో దర్శించుకుని,భక్తి తన్మయంలో మునిగిపోయారు.

# మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం కానాజిగూడలో శ్రీదేవి శరన్నవ రాతలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం ఖానాజిగూడ లో 3, అక్టోబర్ నుండి 12, అక్టోబర్ వరకు శ్రీ దేవి శరన్నవ రాతులను నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థపాకులు డాక్టర్ మొత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. అత్యంత అరుదైన మరకతం తో బడిన స్వామివారి కి బుధవారం ,ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ సందర్భంగా అన్నప్రాసద వితరణ లో పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనాలు తెలువుతూ సాంప్రదాయబద్ధంగా వారికి స్వామి వారి దయ ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రాప్తిచాలని కోరడం జరుగుతుందని వివరించారు..శ్రీదేవి శరన్నవరాత్రులు 3 -10- 24 గురువారం నుండి 12- 10 -24 శనివారం వరకు మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్నందున,,శ్రీదేవి శరన్నవరాత్రులలో దీక్షగా 10 రోజులపాటు, కుంకుమార్చనలు ,108 సార్లు చండీ సప్తశతి పారాయణాలు, చండీ హోమాల లో పాల్గొన్న భక్తులకు మరకత గణపతి లాకెట్టు, సిల్వర్ డాలర్ ప్రసాదంగా ఇవ్వబడుతుందని ఆయన తెలియపరిచారు. పాల్గొనేభక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని, భక్తులను కోరారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకోసం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ చెల్లింపుకు చివరి తేది ఈనెల 25



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః 2024-25 విద్యా సంవత్సరానికి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకోసం నేషనల్ మీన్స్ -కమ్- మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ పరీక్షకోసం పరీక్ష రుసుం చెల్లింపుకోసం ఈనెల 25న చివరి తేదిఅని,ఈ స్కీమ్ పరీక్షలో పరీక్ష రుసం చెల్లించుకోలేని విద్యార్థులు ఈ అవకాశాన్ని సకాలంలో పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం తమ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని ఆమె కోరారు.

# ఘనంగా 'వినయ్' జన్మదిన వేడుక



మౌలాలి, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ తన జన్మదిన వేడుకను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు దివ్యాంగుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి, వారికి తినిపించారు. పలువురు దివ్యాంగులు ఆయనను పూలబొకే, శాలువా తో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ..వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, వారి సంక్షేమం కోసం తన శాయశక్తులా పని చేస్తానని స్పష్టం చేశారు. తన జన్మదిన వేడుకను ఇంత ఘనంగా నిర్వహించటమే కాకుండా, తమ స్వంత డబ్బులతో పేదలకు అన్నదానం చేసిన తోటి దివ్యాంగులను ఆయన అభినందించా రు. తనకు వుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, వెంకటేష్, రజిత, శోభ, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు 25వ తేది చివరి గడువు-జిల్లా యువజన క్రీడా అధికారి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వి.సి. అండ్ ఎం.డి.వారి సూచనలమేరకు హైదరాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడాకారులనుంచి క్రీడా ప్రతిభ వివరములను ,సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను జతచేసి,వారి కార్యదర్శులు,శిక్షకులు,వ్యాయమ ఉపాధ్యాయాలద్వారా ధ్రువీకరించి,ఈనెల 25వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు జింఖానా గ్రౌండ్స్లోని జిల్లా యువజన,క్రీడా కార్యాలయంలో సమర్పించాలని హైదరాబాద్ జిల్లా యువజన ,క్రీడా అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఎస్.రవి (డిఈఓ) ఫోన్ 9293312848,పి.శ్రీనివాస్మూర్తి (అసిస్టెంట్ మేనేజర్) ఫోన్ నెం.9866305212, సిహెచ్.కె. కృష్ణమోహన్రావు (సూపరింటెండెంట్) ఫోన్ 9985348889 అనే నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.



కాప్రా,మేజర్ న్యూస్..పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలందించడమే లక్ష్యంగా కృాఎషి చేస్తుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కృాఎష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. అదివారం హెచ్ బికాలనీ డివిజన్ డబుల్ బెడ్ రూం డిగ్నిటి హౌసింగ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాగ్యనగర్ గ్రీన్ సిటీ,లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ మెడికల్ అసోసియేట్స్ సంయుక్త అద్వర్యంలో కాలనీ ప్రతినిధి బోడ నరేష్,రమేష్ లు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ పస్ట్ వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి,రెండవ వైస్ గవర్నర్ కళ్లెం కృాఎష్ణారెడ్డి,ప్రోగాం కన్వీనర్ డిస్టిక్ పివిస్టీ ఫోరం మంద సురేష్ కుమార్,మాజీ కార్పోరేటర్,లయన్స్ క్లబ్ సభ్యులు పావని మణిపాల్ రెడ్డి,వంజరి ప్రవీణ్ లతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహగారికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి ఉప కేంద్రానికి 2.45 కోట్ల నిధులు మంజూరు చేసి మరియు విడుదల చేస్తూ జీవో జారీ చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు మంత్రి దామోదర్ రాజనరసింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మరియు మా సింగీతం గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉన్న సింగీతం గ్రామంలో ఏర్పడుతుండడం తో చుట్టు పక్కల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



కొల్చారం మేజర్ న్యూస్..- మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం లోతు వాగు మూలమలుపు వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి కౌడిపల్లి మండలం కొట్టాల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సాయికుమార్ 24 నర్సాపూర్ మండలం తుజాల్పూర్ గ్రామంలో తన మామ చాకలి నర్సింలు ఇంట్లో ఉంటూ మెదక్ జిల్లా కేంద్రంలో రుక్మిణి జిరాక్స్ సెంటర్లో డిటిపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు ప్రతిరోజు తన ద్విచక్ర వాహనంపై తుజాల్పూర్ నుండి మెదక్ వెళ్లి వస్తుంటాడని రోజువారి లాగే శనివారం నాడు మెదక్ లో పని ముగించుకొని రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో కొల్చారం గ్రామ శివారులోని లోతు వాగు మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టాడు దీంతో తీవ్ర గాయాలైన సాయికుమార్ ను 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు మృతుడు సాయికుమార్ కు ఐదు నెలల క్రితం వివాహం జరిగినట్లు వెల్లడించారు మృతుడి మామ చాకలి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తాను చదువుకున్న రోజులు, ఆనాటి తనకు విద్యను అభ్యాసించిచంన తోటి విద్యార్థులతో మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 2004 -5 సంవత్సరానికి సంబంధించిన10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, బాబురావు, యాదగిరి, సంగయ్య, శ్రీనివాస్, స్వర్ణ కుమారి ఉపాధ్యాయురాలు హాజరుకావడంతో అనంతరం పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఆంజనేయులు, సుధాకర్, మధుసుదన్ రెడ్డి, బాబాయ్య, అనిల్ కుమార్, జైపాల్, మనోహర్, ముస్తఫా, ఖలీల్, రమేష్, దిగ్వాల్ రాజు, విజయలక్ష్మి, జ్యోతి, మల్లీశ్వరి, బిలాల్ పూర్ రాజు, సంగమేష్, బస్వరాజు, చిట్టి, అర్చన, బాలక్రిష్ణ 2004 - 05 సంవత్సర 10వ తరగతి విద్యార్థి, విద్యార్థులందరు పాల్గొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ ఘనంగా నిర్వహించారు.

## భూ సమస్యల పరిష్కరణకై

**ప్రజావాణిని ఉపయోగించుకోండి మాసాయిపేట్ తహసిల్దార్ జ్ఞాన జ్యోతి.**



ఒకవేళ మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో కాని సమస్యలు వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని కలెక్టర్ కార్యాలయంలో వెంటనే పరిష్కారం అయితదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొంటారని అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




గజ్వేల్ మేజర్ న్యూస్ :-విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే పూర్వ విద్యార్థుల .అపూర్వ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరం లో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం తో 23 సంవత్సరాల తరువాత నాటి వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ,వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు.ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని అన్నారు. ఇకనుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ ల్లో బంధించుకున్నారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని ,విద్య బుద్దులు నేర్పిన గురువులు ఉపాధ్యాయులు, మరవలేమన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, బషిరొద్దీన్, విగ్నేశ్వర రావు, వెంకట్ రెడ్డి, కనకయ్య, పరమేశ్వర రావు , శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుగుణకర్, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి మెమొంట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో విద్యార్థులు భావాని,లింగం, మాదాస్ శ్రీనివాస్, బాల్ రాజ్ గౌడ్, భూపతి, హరికృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గౌడ్, కిషన్, కొండల్ రెడ్డి, బిక్షపతి, నాగ స్వామి, రాజేష్, నరసింహులు, స్వామి, శివకుమార్, కుమార్, కృష్ణ, కొండల్ రెడ్డి, సంపత్, సంతోష్, వెంకట చారి, రమేష్, లక్ష్మి, స్వాతి, స్వప్న, గీత, జ్యోతి, అరుణ, శారద, స్వప్న, రజిత, శ్యామల, సులోచన, బాలమని, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్.బి మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఎల్పిజి బాండ్లుపంచిన నాగులగారి మల్లేశం గౌడ్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. మహిళల పట్ల అపారమైన గౌరవ మర్యాదలున్న పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల హామీతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ గారెంటీ హామీలను అమలుపరిచే దిశంగా రాష్ట్ర గౌర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ముందుకు వెళుతున్న సందర్భంలో కొల్చారం మండలానికి 5700 గ్యాస్ సబ్సిడీ బాండ్లు విడుదల కావడం జరిగింది అట్టి బాండ్లను మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్దిదారులకు మహిళలకు పంచాయతి కార్యదర్శి అక్కడున్న గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది ఈ కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి మంజూరైన 216 గ్యాస్ సబ్సిడీ బాండ్లను లబ్దిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం ఆధ్వర్యంలో అందించడం జరిగింది సందర్భంగా వారు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ప్రభుత్వాలు చూసావు కానీ మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల మహిళలందరూ కూడా సంతోష వ్యక్తం చేయడం జరుగుతుంది..గత ప్రభుత్వాలు కల్లబల్లి మాటలతో కాలం వెళ్లదీసి వచ్చిన హామీలను కూడా అమలుపరచకుండా నేడు ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తప్పుదోవ పట్టియాలని లేనిపోని ఆరోపణ చేసిన వారికి ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరిస్తూ కోతల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ నిరూపించిందని సదరంగం సంతోషం వ్యక్తం చేయడం జరిగింది రాబోవు కాలంలో కూడా మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు పరచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని రాబోవు కాలంలో స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశ దిశగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

ఇచ్చిన ఆగ్గారంటీలో కూడా ఈ పార్టీ ఆ పార్టీ అనకుండా లబ్ధిదారులకు ఏ పార్టీ వారైనా వారికి బాండ్ల అందించడం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది. ఖబర్దార్ ప్రతిపక్షక నాయకుల్లారా సహాయం చేసే చాతగాక చేసే ప్రభుత్వాన్ని చేసిన సహాయాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేయొద్దని సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ముఖ్యమంత్రి తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం జరుగుతుంది అట్టి స్పందన చూసి జీర్ణించుకోలేని ఈ బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్. కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం యాదవ్ కిస్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసన్న గారి నర్సాపూర్ పెద్ది శ్రీనివాస్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ చాకలి ప్రభాకర్. యాదగిరి పంచాయతీ కార్యదర్శి మమత సిబ్బంది తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# అతి పవిత్రమైన తిరుపతి లడ్డుకు అపవిత్రత

**కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

గజ్వేల్ మేజర్ న్యూస్ :-ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు విషయమై రాజకీయాలు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని గజ్వేల్ శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం రోజుగజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నీ దర్శనం కాకపోయినా నీ ప్రసాదం చూస్తే నిన్ను చూసినట్టే అని మురిసిపోయేవాళ్లం కానీ ఈనాడు ఈ ప్రసాదం చూస్తేనే భయపడే స్థితికి వచ్చామని , ఇకనైనా ఉన్నత అధికారులు కళ్ళు తెరవాలన్నారు. తిరుపతి లడ్డు రుచి, వాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదన్నారు. పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ లడ్డు పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు. ఇకనైనా మేల్కొని దేవాలయం పై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో



రామకోటి ప్రతినిధులు చిగుర్పల్లి వెంకటేశం, ముడిపడిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.